# అబద్ధంలాంటి నిజం

రావు నవ్వాడు.

"ఔను పార్టిషన్‌లో ఈ ఇల్లు నా కొచ్చింది. ఎలాగూ ఈ ఊర్నించి కదిలేది లేదు. అందుకని ముందునించే ఒక్కొక్కటే అరేంజ్ చేసుకుంటున్నాను" అన్నాడు.

కాస్సేపాగి, "రండి బైట గదిలో కూర్చొని తాగుదాం" అన్నాడు. ఇద్దరూ గ్లాసులు పట్టుకొని బైట కొచ్చారు. కిటికీ తలుపు తీశాడు రావు. బైట వర్షం అలాగే ఉంది. చల్లటి గాలి ఒక్కసారిగా లోపలికి తోసుకొచ్చింది. వచ్చి కుర్చీలో కూర్చొని నెమ్మదిగా టీ సిప్ చేయసాగాడు. బైట నుంచి చల్లటి గాలి వీస్తుంటే అలా వేడి వేడి టీ తాగటం రిలాక్సింగ్‌గా అనిపించింది.

"టైమెంతయింది?"

"పదకొండు." టైమ్ చూసి చెప్పాడు. ఒక్క క్షణం మౌనం ఇద్దరి మధ్యా నాట్యం చేసింది. శైలజ టీ గ్లాసు కింద పెట్టింది. రావు తనూ పూర్తిచేసి ఆమె గ్లాసుకూడా తీసుకో బోయాడు. శైలజ చటుక్కున వంగి, "ఇలా ఇవ్వండి — నేను లోపల పెట్టేస్తాను."

"కాదు. కడగాలి" అన్నాడు రావు. అతను ప్రిన్స్‌పిల్డ్.

"నేను కడుగుతాను" అందామె పట్టుదలగా.

రావు నవ్వి, ఆ ప్రయత్నం విరమించుకుని కుర్చీలో వెనక్కి జారగిలబడి కూర్చొన్నాడు. ఆమె గ్లాసులు తీయటానికి ముందుకు వంగినప్పుడు పైట భుజం మీదుగా క్రిందికి జారింది. దాన్ని మోచేతి దగ్గర ఆపి గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది. ఆమె మెడక్రింద లోతైన పచ్చటి గీత లైటు కాంతిలో క్షణంసేపు తళుక్కున మెరిసింది.

శైలజ కొళాయి దగ్గర గ్లాసులు రెండూ కడిగేసి పెట్టటానికి వంటింట్లోకి వెళ్ళింది. రాక్‌లో గ్లాసులు పెట్టేసి వస్తూంటే గుమ్మం మీద నుంచి ఏదో పడ్డట్టయింది ... ఆమెకి బల్లి అంటే చచ్చేటంత భయం. మెడ మీద ఏదో పడగానే భయంతో కెవ్వున అరిచి మెడ తడుముకుంది. ఇంకా అది చేతికి తగలటంతో ఇంకోసారి అరిచి ముందుకు పరిగెత్తింది. ఆమె మొదటి కేకతో వడివడిగా వచ్చిన రావు ఆమెను పొదివి పట్టుకున్నాడు. దాదాపు స్పృహ పిల్లిన స్థితిలో ఆమె అతన్ని ఆసరాగా తీసుకొని రెండు క్షణాలసేపు అలానే ఉండిపోయింది. రావు ఆమె నేమీ డిస్టర్బ్ చెయ్యకుండా కొంచెంసేపు ఉండి తర్వాత నెమ్మదిగా, "ఏమైంది అలా కంగారు పడ్డారు?" అని అడిగాడు.

అప్పటికే మామూలు స్థితికి వచ్చిన శైలజ — తన ఉనికి గమనించి చటుక్కున అతన్నించి దూరంగా ఒకడుగువేసి, "బల్లి" అంది. ఆమె మొహం అంతా చమటతో తడిసిపోయి ఉంది.



\- యండమూరి వీరేంద్రనాథ్

రావు—"ఏదీ? ఎక్కడ" అంటూ చుట్టూ పరీక్షగా చూసి గడప దగ్గర పడి ఉన్న పురి కొస ముక్క తీసి "ఇదేనా" అన్నాడు.

దాన్ని చూసేసరికి శైలజకి సిగ్గుతో "వరసగా రెండు కేకలు పెట్టడంతో తల కొట్టేసి నట్టైంది. తల వాల్చుకుని, "బల్లంటే నాకు భయం ... చాలా భయం." అంది.

ఇద్దరూ ముందు గదిలోకి నడిచారు.

కంగారుపడ్డాను" అన్నా డతను.

ఆమె మాట్లాడలేదు. "బల్లి పడగానే అప్రయత్నంగా ఒక కేక పెట్టడం సహజం కానీ ... " అని చెప్పబోతున్న రావుని మధ్యలో ఆపుచేసి "పోన్లెండి. ఇక ఆ విషయం వదిలేద్దాం" అందామె. జరిగింది తల్చుకుంటూంటే ఆమె చెక్కిళ్ళు అప్రయత్నంగా ఎర్రబడ్డాయి.

"నేను పక్కల విషయం చూస్తాను" అంటూ అతను ప్రక్క గదిలోకి వెళ్ళబోయాడు.

ఆమె కంగారుగా, "వద్దు నేను వెళ్ళిపోతాను" అంది అతన్ని వారిస్తూ.

రావు ఆమె వైపు సూటిగా చూశాడు. తరవాత గుమ్మం దగ్గరకు వెళ్ళి బయట తలుపు తెరిచాడు.

"సరే మీ నిర్ణయాన్ని ఇంక మార్చుకోని పక్షంలో..." అని ఆగి "మీరు వెళ్ళిపో దల్చుకుంటే నా కేమీ అభ్యంతరం లేదు. కానీ ... బైట వర్షం చూశారుగా. ఈ వర్షంలో రిక్షా ఏదైనా దొరుకుతుందని నే ననుకోను. అదీ కాక మీ ఇంటికి రిక్షా కట్టడానికి ఏ రిక్షావాడూ ఈ వర్షంలో ఒప్పుకోడు. ఈ సందు దాటగానే రోడ్లు ఎలా ఉంటుందో మీకూ తెలుసు" అన్నాడు.

శైలజకి ఎటూ పాలుపోలేదు. కాలి బొటనవేలు నేలమీద రాస్తూ అలానే క్షణం సేపు ఆలోచిస్తూ నిలబడిపోయింది. రావు తలుపు వేశాడు.

లోపల్నించి పరుపు ఇంకొకటి తీసుకొచ్చి కింద మంచం మీద వేశాడు. అతను చేస్తున్నది చూస్తూ ఉండిపోవటం తప్ప మరేమీ చెయ్యలేకపోయింది ఆమె.

పక్కమీద తెల్లటి దుప్పటి పరుస్తూ, "ఇలా అప్పుడప్పుడూ గెస్ట్సు రావటం అలవాటే. అందుకనే రెండో పక్క ఎప్పుడూ రెడీగా ఉంచుతాను" అనాడు రావు.

శైలజ కిదంతా కొత్తగా కనబడుతోంది. సాధారణంగా బాచులర్సు రూమ్సునీ, వాళ్ళ జీవితాన్ని ఇంకోలా ఊహించుకొంది. కాని, ఇతని జీవితమంతా ఆమెకి ఆశ్చర్యం కలిగించింది. ఇరవై ఆరేళ్ళ వయసులో ఇంత బాధ్యతా, కాలిక్యులేషనూ ఉన్న యువకులు తక్కువే అనుకుంది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" అన్న మాటతో ఈ లోకంలోకి వచ్చి 'ఏమీలే' దన్నట్టు తలూపింది.

"అయితే ఏమైనా కబుర్లు చెప్పండి", అంటూ తన మంచం మీద కూర్చొన్నాడు. శైలజ ఒక క్షణం మాట్లాడలేదు, [illegible] భావుణ్ణమకొంది. కానీ, ఆ విషయం ఎలా చెప్పగలదు — అతనికి తెలియాలి గాని.

ఆమె ఆలోచనల్ని ఇంకోలా అర్థం చేసుకొని, అతను లేస్తూ—"మీరు కంపల్సరీగా వెళ్ళిపోవాలనుకొంటే ... పదండి. నేనూ వస్తాను. ఏదోలా మిమ్మల్ని ఇల్లు చేరుస్తాను" అన్నాడు.

ఆమె మరుక్షణంలో ఒక నిర్ణయానికి వచ్చేసినట్టు—ఆమె "వద్దులెండి. నే నింక ఆ ఆలోచన పెట్టుకోను" అంది. ఆ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆమెకు ముందున్న భయం పోయింది. అతనో మామూలుగా మాట్లాడసాగింది. దాదాపు ఓ అరగంటసేపు ఇద్దరూ చాలా విషయాల మీద మాట్లాడుకొన్నారు. టాపిక్ పుస్తకాల మీదికి మళ్ళింది.

"మీ కే రచయిత అంటే ఇష్టం?" అడిగింది.

"నేను సాధారణంగా ఎక్కువ పుస్తకాలు చదవను. మొన్న మొన్నటి దాకా నాకు నా చదువుతోనే సరిపోయింది" అన్నా డతను.

"ఇరవై అయిదేళ్ళు వచ్చే వరకూ చదువేమిటి?" అందామె ఆశ్చర్యంగా.

"చార్టర్డ్ అకౌంటెన్సీ! బి. కామ్ అయ్యాక నాలుగేళ్ళు చదవాలి."

"అయితే, ప్రస్తుతం మీ కెంత జీతం వస్తోంది?" ప్రశ్నించింది. రావు నవ్వి, "ఆడవాళ్ళ వయసూ, మగవాడి జీతం అడక్కూడదు" అన్నాడు.

ఆమె కూడా నవ్వి, "పర్లేదు. నా వయస్సు ఇరవై రెండు. మీ జీతం చెప్పండి." అంది.

అతను ఒక క్షణం ఆలోచించి, "చెప్పటం కష్టం. ప్రాక్టీస్ కాబట్టి 'ఇంత' అని ఉండదు. ఏవరేజ్ న బహుశ ఏడెనిమిది వందలు ఉండొచ్చు. ప్రారంభ దశ కాబట్టి" అన్నాడు.

ఏమీ ఆలోచించకుండా ఆమె చటుక్కున, "మిమ్మల్ని చేసుకునే అమ్మాయి చాలా అదృష్టవంతురాలు" అంది. రావు కళ్ళు పెద్దవి చేసి "ఎందుకో" అన్నాడు.

తను మరీ చొరవ తీసుకుని మాట్లాడేమో అన్న భావంతో ఆమె ఒక క్షణం మాట్లాడలేదు. తరవాత తను అన్న మాటల్ని కవర్ చేసుకుంటూ, "మీ క్యాలిబరే అమ్మాయిని సంతోష పెట్టడంకోసం మీరు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారో మీ ఇల్లే చెబుతోంది" అంది. మామూలు మనిషి కుండే బలహీనతవల్ల రావు మొహంలో సంతోషం కనబడింది. దాన్ని పైకి రానీయకుండా జాగ్రత్త పడటానికి అతను టాపిక్ మారుస్తూ, "మీ అభిమాన రచయిత ఎవరు?" అన్నాడు.

ఆమె వెంటనే "చలం" అంది. చల మెవరో అతనికి తెలీదు. కానీ "ఓహో" అన్నట్టు తల పంకించాడు. ఆమె ముందుకి వంగి, "'మైదానం' చదివారా?" అంది కుతూహలంగా.

రావు బిక్కమొహంతో "లేదు" అన్నాడు. ఆమె మొహంలో స్పష్టమైన నిరాశ కనిపించింది. తనలో తనే అనుకుంటున్నట్టు—"మాస్టర్ పీస్" అంది. రావు మాట్లాడలేదు. ఆమె ఏదో చెప్పబోతూ ఉండగా దూరంగా పిడుగు పడ్డట్టు పెద్దగా ఉరిమింది. గదిలో ఉన్న చిన్న చిన్న వస్తువులు కొద్దిగా కదిలినయ్... కరెంటు పోయింది.

గది అంతా దట్టమైన చీకటి అలుముకుంది. పక్కన ఏముందో కూడా కనబడటం లేదు. బైట వర్షం చప్పుడు తప్ప ఇంకేమీ వినిపించటం లేదు.

"భయం వేస్తోందా?" నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ప్రశ్నించాడు.

ఆమె చిన్నగా నవ్వినట్టు వినిపించింది. "కొద్దిగా" అంది. "అయినా, ఇది చాలా బాగుంది."

"ఏది?"

"ఈ చీకటి, బయట వర్షం ... ఈ నీ రవం" ఆమె కంఠంలో ఏదో అస్థిత్వం స్పందించింది.

రావు ఒక్క క్షణం ఊరుకుని, "మీ వెనకే గూట్లో కొవ్వొత్తి, పక్కనే అగ్గిపెట్టె ఉంటాయి. తీసి వెలిగించండి" అన్నాడు.

అటువైపు నుంచి అలికిడి ఏమీ వినిపించకపోవడంతో రావు లేచి, ఎదుటి మంచమూ, దాని వెనక గూడూ ఊహించి ప్రక్కనుంచి దాని దగ్గిరకు వెళ్ళాడు.

ఈ లోపునే శైలజ కొవ్వొత్తి, అగ్గిపెట్టె తీసుకుని లేచి నిలబడింది. అది ఊహించని రావు ఇంకో అడుగు ముందుకు వేశాడు ...

ఆమె శరీరం మెత్తగా తగిలింది. ఆమె ముంగురులు అతని చెంపను సుతారంగా స్పృశించినాయ్. ఆమె వక్షస్థలం, కడుపూ అతని శరీరానికి గట్టిగా ఒత్తుకున్నాయి. ఒక్క క్షణమే! అతను చటుక్కున వెనక్కి అడుగు వేసి "సారీ" అన్నాడు.

# స్మరణవీధి

## వెల్లూరి శ్రీనివాసమూర్తి

తీలల గప్పించి నిద్దుర కలతబుట్టు
నా స్మరణవీధి నిల్చు ననారతమ్ము
అమిత వాత్సల్య భావచంద్రాతపంబు
కురియుచున్నది నీదు కన్గోవలందు

గాలి కదలిక లేని వృక్షంబువోలె
స్తబ్ధమై నిల్చి నా హృదంతర మదేమొ
తానుగా మోకరిల్లి వందనశతమ్ము
అర్పణము చేసికొనియె నీ యంతికమున

శ్రవణపేయములైన భాషణము లెల్ల
వేదసూక్తుల వోలె నావిష్కరింతు
పులకరించిన నా డెందమున నదించు
తానకీన మహోదాత్త ధర్మబోధ!

ఒక్క గంగాప్రవాహమ్మె వ్యోమసీమ
నిడిపడి ప్రవహించు వేయి దీవెనల కొఱకు
నే స్మరించెదను— ప్రేవు గాంధీమహాత్మ
భరత శిశుమూర్తి కోక తాలిపాట బాడి. ★

"కాన్వొత్తి పడిపోయింది" అందామె. చీకట్లో ఏమీ కనబడటం లేదు.

ఒక్క క్షణం ఆగి "దొరికిందా" అని అడిగాడు.

"లేదు." వెతుకుతూనే జవాబిచ్చింది.

తనుకూడా వెతకటంకోసం చెయ్యి చాచి వంగబోయేడు. చీరకీ, జాకెట్‌కీ మధ్య, ఆచ్ఛాదనలేని ఆమె శరీరం చల్లగా తగిలింది. షాక్ తగిలినట్టు చెయ్యి వెనక్కి తీసేసుకుని, "సారీ" అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. అగ్గిపుల్ల వెలిగించి ఆ వెలుతుర్లో కొవ్వొత్తిని క్షణంలో వెతికి పట్టుకుని వెలిగించింది. ఆమె చేతుల్లోంచి దాన్ని తీసుకొని బల్లకి అతికించాడు. గదిలో వస్తువులు స్పష్టంగా కనిపించసాగినయ్.

"ఇక ఈ రాత్రికి కరెంట్ రాదు" అన్నాడు రావు, తన పక్కమీదకు చేరుకుని. ఆమె తలగడ సరిగా సర్దుకుని పడుకుంది.

రావు కాళ్ళ దగ్గిర దుప్పటి తీసి కప్పుకుంటూ "గుడ్ నైట్" అన్నాడు. అట్నుంచి ఏమీ సమాధానం రాకపోవడంతో పక్కకి తిరిగి చూశాడు. అతనివైపు తదేకంగా చూస్తున్న శైలజ కళ్ళు దించేసుకుని, "గుడ్ నైట్" అంది.

రెండు నిమిషాల్లో రావుకి నిద్ర పట్టేసింది.

* * *

"నీ అంత చవట, వెధవ మరియూ ఫూల్ ఇంకెవరూ ఉండరు ఈభూమ్మీద" అన్నాడు పాణి, సిగరెట్ ఆష్ ట్రేలో పడేస్తూ.

ప్రకాశరావు బిక్కమొహం పెట్టి "ఏం?" అన్నాడు.

"సిగ్గులేక ఎందుకని అడుగుతావా? అందమైన అమ్మాయి రాత్రంతా నీ రూమ్‌లో ఉంటే ఏమీ చెయ్యకుండా ఋష్యశృంగుడిలా శుభ్రంగా నిద్రపోయావా? నిజంగా నీ స్థానంలో నేనుంటే ..."

"ఊ! ఉంటే?"

"అదికూడా నేనే చెప్పాలట్రా ఇడియట్? నేను ఎంజాయ్ చెయ్యటమే కాకుండా ఆ అమ్మాయికి కూడా మర్చిపోలేని అనుభవాన్ని అందించి ఉండేవాణ్ణి."

రావు మొహం చిట్లించి "అంటే — ఆ అమ్మాయి కూడా దానికోసమే తహతహ లాడుతూ ఆ రాత్రి తపించిపోయిం దంటావా?"

పాణి నవ్వాడు. "ఆడవాళ్ళు తహతహ లాడరు, బ్రదర్, మనమే చొరవ తీసుకోవాలి! నువ్వలా 'మంచి బాలుడుసోమూ' లా పడుకోవటం చూసి ఆ అమ్మాయి ఏమని అనుకుని ఉంటుందో తెలుసా?"

రావు ఆత్రతగా ముందుకు వంగి, "ఏమని అనుకుని ఉంటుంది" అని అడిగాడు.

"వీడు ఇంపొటెంటు అనుకుని ఉంటుంది."

రావు మొహం తెల్లగా పాలిపోయింది. "అంతేనంటావా?" అన్నాడు.

"ఆహా అక్షరాలా అంతే."

పాణి వెళ్ళిపోయాక చాలాసేపు దానిగురించే ఆలోచిస్తూ కూర్చొన్నాడు. ఆలోచించిన కొద్దీ తను చేసింది సవ్యం కాదేమో అన్న భావం బలపడసాగింది.

జరిగిన విషయాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి జ్ఞాపకం రాసాగాయి.

— వరసగా రెండు కేకలు పెట్టటం, జారిన పైట పైకి తీసుకోకపోవడం, చేతిలో అగ్గిపెట్టె ఉంచుకుని వెలిగించకపోవడం ...

చిత్రమేమిటంటే — ఈ కోణంలోంచి ఆలోచించడం మొదలు పెట్టిన తర్వాత జరిగిన ప్రతి సంఘటనా ఆమెలో అంతర్గతంగా ఆ కోర్కె ఉన్నదేమో అనిపించేలా కనపడింది. ఆలోచించిన కొద్దీ తను తప్పుచేశానేమో అనిపించసాగింది. ఎంత మంచి అనుభవాన్ని మిస్ అయ్యాడో తను ... ఆ అమ్మాయి ఏమనుకుంటుందే ఏమో.

తన స్నేహితురాళ్ళతో ఆ అమ్మాయి ఈ చేతకానితనం గురించి చెప్పి నవ్వుకోటాన్ని ఊహించాడు. ఎంత మూర్ఖుడిలా ప్రవర్తించాడు తను! తలచుకునే కొద్దీ ఏడుపొచ్చింది.

* * *

అకస్మాత్తుగా బస్‌స్టాప్‌లో శైలజ కనబడేసరికి చటుక్కున బ్రేక్ వేసి స్కూటర్ ఆపుచేశాడు రావు. సాయంత్రం అయి దయింది.

అతన్ని చూసి శైలజ చిరునవ్వుతో దగ్గిరకొచ్చింది.

"బావున్నారా?" అడిగాడు, కాలు నేల మీద ఆన్చి స్కూటరు పరిగ్గా బాలెన్సు చేస్తూ. ఆమె నవ్వుతూ తల ఊపింది.

"ఇంటికేనా?"

"అవును ..." అని, "మీరు?" తిరిగి ప్రశ్నించింది.

"నేనూ ఇంటికే!" జవాబిచ్చాడు. "మీరూ వస్తారా — డ్రాప్ చేస్తాను"

కళ్ళు పెద్దవిగా చేసి, "అమ్మో!" అంది.

నవ్వుతూ — "ఏం?" అన్నాడు.

"ఇంకా నయం ... మీ స్కూటర్ మీద కూర్చోవడం ఎవరన్నా చూస్తే."


దసరా శుభాకాంక్షలు

నానబెట్టిన ఆహార ధాన్యాలను రుబ్బు మెషినులు

(SOAKED FOOD GRAINS GRINDING MACHINES)



* మా మినీ రకం గ్రైండర్లను అమర్చుకొనండి. ఇవి ఇళ్ళలో వాడకానికి ప్రత్యేకంగా తయారుచేయబడినవి. నెలసరి విద్యుచ్ఛక్తి బిల్లు రు. 2—00 ల లోపునే ఉంటుంది

* హాస్టళ్ళు, హోటళ్ళు, కాంటీన్లకు వేరు నమూనాలు ఒంటి గ్రైండరువి మరియు జంట గ్రైండర్లవి ఉన్నవి.

* చిక్కు పెట్టకుండ పనిచేసేట్లు మంచి గ్యారంటీతో అమ్మబడుతున్నవి.

మేము కాఫీ గింజలు, గ్రైండర్లు, రోస్టర్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు, వంపుసెట్లు కూడా సప్లయి చేస్తున్నాము.



బూటకపు ఏజంట్లవల్లను, మాయవారి కంపెనీల వల్లను మోసపోకండి. సరాసరి మాతో వ్యవహరించండి.


వివరాలకు వ్రాయండి లేదా విచ్చేయండి:

శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్,

145/ఏ, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్-3.

ఫోన్లు: ఆఫీసు: 77327 నివాసం: 78103

ARTEX



సంజవేళ

ఫోటో—డి. వి. సోమయాజులు (పాండిచ్చేరి)

రావు అన్నాడు: "ఆ రోజు మీరు ఇంటికి వెళ్ళి "వీడికి ఏం చేతకాదు, వీరికి. .' అని నా గురించి అనుకున్నారేమో అనుకున్నాను. ఆలోచించిన కొద్దీ ఆ భావమే స్థిరపడిపోయింది."

శైలజ మొహం చిట్లించి అసహ్యంగా "ఛీ" అంది. రావు మొహం వాడిపోయింది.

"నేను మాత్రం ఏం చెయ్యను?" అన్నాడు శుష్కంగా నవ్వి.

"హోటల్లో కూర్చొని మనం ఇడ్లీకి ఆర్డరిచ్చిన తరవాత పక్కవాడు దోసె తింటూంటే దానికి ఆర్డరిస్తే బాగుండేదేమో అనిపిస్తుంది. . . అదే బలహీనత! పక్కవాడి అనుభవంలో ఏదో ఆనందాన్ని మనం మిస్సవుతున్నామేమో అన్నది అనుమానం! ! !

"ఈ రెండే నన్నీ పనికి ప్రోత్సహించాయి. నన్నర్థం చేసుకోండి."

శైలజ మాట్లాడలేదు.

రావు ఒక నిశ్చయానికి వచ్చిన వాడిలా లేచి వెళ్ళి తలుపు తీశాడు. బయట వర్షం పూర్తిగా తగ్గిపోయింది. వెనక్కి వచ్చి శైలజ ఎదురుగా నిలబడ్డాడు. ఆమె తలఎత్తి చూసింది.

"మన ఈ స్నేహం ప్రేమలోకి, ఆ తరవాత పెళ్ళిలోకి దిగేటంతగా పెరుగుతుందని నేననుకోను. కాని, మన పరిచయం ఈ అపార్థంతో విడిపోవడం నా కిష్టం లేదు. చాలా సిన్సియర్‌గా చెపుతున్నాను..." అని క్షణం ఆగి— "మీరు వెళ్ళిపోదలుచుకుంటే వెళ్ళిపోండి. వర్షం పూర్తిగా తగ్గిపోయింది. కాని, నేను చెప్పింది అర్థం చేసుకున్నారనీ, నన్ను క్షమించారనీ తెలిస్తే నాకు కొంచెం తేలిగ్గా ఉంటుంది."

శైలజ తల దించేసుకుని కొంగు వేలికి చుట్టుకుంటూంది.

"నేను లోపలికి వెళుతున్నాను. అయిదు నిమిషాల్లో టీ తయారు చేస్తాను. ఇది ఇంకో రకం ట్రాప్ అనుకోకుండా నేను చెప్పింది అర్థం చేసుకున్నట్లయితే, నా సిన్సియారిటీ మీద నమ్మకం ఉంటే నేను వచ్చేవరకూ ఉండండి. లేకపోతే గుడ్‌బై. . . గుడ్‌బై ఫరెవర్. . . మీకు బయట రిక్షా సులభంగానే దొరుకుతుంది" అని ఆమె వైపు ఇంక చూడకుండా లోపలికి వెళ్ళిపోయాడు.

టీ కాగుతున్నంత సేపూ రావు మనసంతా బయట గదిమీదే ఉంది. బయట ఏమీ వినబడలేదు. ఆమె ఉందో లేదో చూద్దామన్న ఆలోచనని బలవంతంగా నొక్కిపెట్టి టీ కలిపాడు. దాన్ని కెటిల్‌లోనే ఉంచి బయటికొచ్చాడు. డోర్ కర్టెన్ పక్కకి తొలగించబోతూ ఉంటే చేతులు వణికాయి. నెమ్మదిగా పక్కకి తీసి చూశాడు. . .

ఆమె ఉంది!

* * *

ఈ ప్రపంచంలో చాలా మంది జీవితాన్ని అనుభవించరు. ప్రేక్షకుడిలా చూస్తూ ఉంటారు. 'మిస్స'వుతున్నామనే తొందరపాటే వీళ్ళని ఏదైనా అనుభవానికి పురికొల్పుతుంది తప్ప— అందులోంచి ఆనందాన్ని ఆస్వాదించాలనే ఆసక్తి ఏమీ ఉండదు ఇలాంటి వ్యక్తులకి. అవతలివాడు సిగరెట్టు తాగటంలో పొందే ఆనందాన్ని తను పోగొట్టుకుంటున్నానేమో అన్న భావంతోనే ఈ రకం మనిషి సిగరెట్టు తాగటం ప్రారంభిస్తాడు. అర్థం చేసుకోలేకపోతే వీళ్ళంత దురదృష్టవంతులు ఇంకెవరూ ఉండరు. ★